మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలుపాలి

మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

బడంగ్ పేట్, మార్చి 23: మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలుపాలని రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు అఖిల పక్ష నాయకులు విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండే మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపేందుకు ప్రయత్నిస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారని నాయకులు పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్ష లను అఖిల పక్ష నాయకుల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని మహేశ్వరం మండలం లోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలిపి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

రేషన్ డీలర్ల సంఘం మండలాధ్యక్షుడిగా బాలయ్య

నూతన కార్యవర్గ సభ్యులు

కందుకూరు, మార్చి 23: కందుకూరు మండలం రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా దాసర్లపల్లి గ్రామానికి చెందిన డీలర్ బాలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం తాసీల్దార్ కార్యాలయం ఆవరణలో మండల పరిధిలోని 46 షాపుల దుకాణ డీలర్లు సమావేశమయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా జంగయ్య ,ప్రధాన కార్యదర్శిగా విజయ రాజు, కార్యదర్శిగా రామ చందర్, కోశాధికారిగా రాజు, సలహాదారులుగా బొక్క వీణ బాల్ రెడ్డి, లక్ష్మయ్య, దశరథ గౌడ్,జ్యోతి, కృష్ణారెడ్డి, కేశవులు గౌడ్, రాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి ఘనత కేసీఆర్‌దే

రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- ముంపు సమస్యకు పరిష్కారం
- చెరువుల అభివృద్ధి, ఇంటింటికీ తాగునీళ్లు
- నవయుగ కాలనీలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట్, మార్చి 23 : ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించింది తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి తెలిపారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటో డివిజన్‌లో ఉన్న నవయుగ కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం ఆమె ప్రారంభించారు. కాలనీ రచయితలు, కవులు రమణ, చక్రవర్తి, గోపాల్ తదితరులు ఎమ్మెల్యేకు, మాజీ కార్పొరేటర్ పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డికి మెమోంటో అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల క్రితం చిన్నపాటి వర్షం వచ్చిందంటేనే ఈ ప్రాంత ప్రజల గుండెల్లో రైళ్లు పరుగెత్తేవని గుర్తు చేశారు. వరదలతో కాలనీలన్నీ జలమయంగా మారేవన్నారు. ముంపు సమస్యను పరిష్కరించడానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకుపోగా వందల కోట్ల రూపాయలు కేటాయించారని గుర్తు చేశారు. బడంగ్ పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న ముంపు సమస్యను పరిష్కరించడానికి రూ.100 కోట్లు కేటాయించారని తెలిపారు. చెరువులలోకి మురుగునీరు పోకుండా ప్రత్యేక ట్రంక్ లైన్ ఏర్పాటు చేశారన్నారు. ఎస్ఎన్‌డీపీ నాలాలను ఏర్పాటు చేయించి మురుగునీటి సమస్యను పరిష్కరించామన్నారు. కోట్లాది రూపాయలతో చెరువులను సుందరీ కరణ చేశామన్నారు. చిల్డ్రన్ పార్కులు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేశామన్నారు. మిషన్‌కాకతీయ ద్వారా చెరువుల్లో పూడిక తీయించి అభివృద్ధి చేశామన్నారు. చెరువుల పైన చాలామంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీళ్లు అందించిన ఘనత కేసీఆర్‌దేనని గుర్తుచేశారు. గ్రామాలోల ఏ విధంగా మిషన్ భగీరథ ద్వారా నీటిని అందించారో నగర శివారు ప్రాంతాలకు అదే విధంగా అందించాలని కేసీఆర్, కేటీఆర్ దృష్టికి తీసుకుపోవడంతో రూ. 1200 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మహేశ్వరం నియోజకవర్గానికి రూ. 310 కోట్లు కేటాయించడంతో పెద్ద పెద్ద రిజర్వాయర్లు, పైపులైను పనులు చేయించి తాగునీటి సమస్యను తీర్చామన్నారు. మహేశ్వరం నియోజకవర్గం నుంచి సబితా ఇంద్రారెడ్డి గెలవద్దని బీజేపీ, కాంగ్రెస్ ఆది నాయకత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు తనను గెలిపించారన్నారు. మహేశ్వరం ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారని అన్నారు. దేశాధి నేతలు వచ్చి ప్రచారం చేసిన తన పై ఉన్న నమ్మకంతో గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. మిగిలిన సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు.

నవయుగ కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

సీసీల ఏర్పాటు అభినందనీయం..

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల శాంతి భద్రతకు విఘాతం కలవకుండా ఉంటుందన్నారు. ఎలాంటి సంఘటనలు జరిగిన ఆధారాలతో సహా లభిస్తాయన్నారు. వందమంది పోలీసులతో సమానం ఒక్క సీసీ కెమెరా అన్నారు. కాలనీవాసుల అందరూ కలిసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాసరెడ్డి, సూర్ణ గంటి అర్జున్ , బీఆర్ఎస్ నాయకులు రామిడి రామిరెడ్డి, పెద్ద బావి ఆనంద్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, సమ్ రెడ్డి వెంకట్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, కాలనీవాసులు మురళి కృష్ణ, ప్రసాద్, గోపాల్ వినోద్, రాజేశ్వర్ రెడ్డి, శేఖర్, సత్య నారాయణ, నాగార్జున పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

నాగలింగేశ్వరస్వామి ఆలయ ముఖద్వారం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

చంపాపేట, మార్చి 23: ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఆదివారం చంపాపేట డివిజన్ పరిధి కర్మన్ ఘాట్ ఓల్డ్ విలేజ్‌లోని శ్రీ భవానీ సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం, ఇటీవల నూతనంగా నిర్మించిన దేవాలయ ముఖద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయ ముఖద్వారం ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యేను ఆలయ నిర్వాహకులు శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురాతనమైన శివాలయం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. దేవాలయ వార్షికోత్సవంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, గడ్డి అన్నారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి వేర్వేరు సమయాల్లో పాల్గొని స్వాములోరికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోరిపల్లి లక్ష్మయ్య, కమిటీ సభ్యులు కోయిల కొండ సుధాకర్, పెంటరాజు ,పురుషోత్తం ,నవీన్, విజయ్,ప్రవీణ్, బాలు, కిశోర్ కుమార్ ,మల్లేశ్,డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ముడుపు రాజ్ కుమార్ రెడ్డి, ఎల్బీనగర్ యూత్ అధ్యక్షుడు రవి ముదిరాజ్, బిర్ఎస్ సీనియర్ నాయకులు సదానంద రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త చేగోని మల్లేశ్‌గౌడ్, ఉమామహేశ్వర్, రోజా రెడ్డి, శివ గౌడ్, కానుగుల జగదీశ్ గౌడ్, టవర్ శ్రీను, ఊరుకొండ రమాదేవి, చందు యాదవ్, వసంత రెడ్డి, కొండ యాదగిరి పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వర ఆలయ వార్షికోత్సవం

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్‌రెడ్డిని సన్మానించిన నిర్వాహకులు

మన్సురాబాద్, మార్చి 23: మన్సురాబాద్ డివిజన్ విజయశ్రీ కాలనీలోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం 9వ వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం ఆలయంలో ప్రబోధికం, ఉత్సవాంగ స్నాపనం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, దీక్ష శ్రీకారం, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, శాంతి హోమం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ఇరువురిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీర్క నర్సిరెడ్డి, కాలనీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మార్గం రాజేశ్, ఆలయ కమిటీ కార్యదర్శి రమణా రెడ్డి, కోశాధికారి లోకేశ్వర్ గౌడ్, నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు.

రేపు రాజరాజేశ్వరి ఆలయ వార్షికోత్సవం

మలక్ పేట, మార్చి 23: మూసారాం బాగ్‌లోని శ్రీ దుర్గా రాజరాజేశ్వరి త్రిశక్తి దేవాలయ తొమ్మిదో వార్షికోత్సవాన్ని ఈనెల 25న మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకంటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి కాటపల్లి రాజేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఉదయం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉదయం ఎనిమిది గంటలకు విఘ్నేశ్వర పూజ పుణ్యహ వచనంతో ప్రారంభమయ్యే వార్షికోత్సవ పూజల్లో 8:30 గంటలకు మూలమూర్తులకు(అమ్మవార్లకు) అభిషేకాలు, 10:15 గంటలకు చండీ హోమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మధ్యాహ్నం 12:30 గంటలకు పూర్ణాహుతి అనంతరం 1.15 గంటలకు అన్న ప్రసాద వితరణ గావించనున్నట్లు వారు తెలిపారు. చండీ హోమం, ప్రత్యేక పూజల్లో పాల్గొనే భక్తులు రూ. 501 చెల్లించి ఆలయ కమిటీ సభ్యుల వద్ద రసీదు పొందవలెనని పేర్కొన్నారు. వార్షికోత్సవాలకు ధన, వస్తు రూపేనా ఇవ్వదలచిన దాతలు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలన్నారు.

నీటి వృథాను అరికడుదాం

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సభ్యులు

చంపాపేట, మార్చి 23: నీటి వృథాను అరికడుదాం, జల సంరక్షణ కోసం కృషి చేద్దామని సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ సురేందర్ అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జలమండలి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి 31 వరకు జల సంరక్షణ పై నిర్వహించ తలపెట్టిన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం లింగోజిగూడ డివిజన్ పరిధి అధికారినగర్ లో నీటి వృథాను అరికట్టాలని జల సంరక్షణకు కృషి చేయాలని తెలియజేస్తూ మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. అనంతరం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ర్యాలీ బ్యానర్ ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ సురేందర్ మాట్లాడుతూ నగర వాసులకు నీటిని అందించేందుకు జలమండలి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. వేసవి కాలంలో భూగర్భజలాలు గణనీయంగా తగ్గే ప్రమాదం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి నీటిని పొదుపు చేసుకున్నట్లయితే, నీటికి ఇబ్బందులు రాకుండా ఉంటాయన్నారు. నీటిని వృథా చేస్తూ ఇండ్లు కడగటం, వాహనాలు కడగటం చేయొద్దని సూచించారు. నల్లాలకు తప్పనిసరిగా ఆన్ ఆఫ్‌లు బిగించుకోవాలి, నల్లాలు లీకేజీ లేకుండా చూసుకోవాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల మహిళలు టీఎల్ఎఫ్ రిసోర్స్ పర్సన్ మమత మాట్లాడుతూ మహిళ అన్నింటిలో పొదుపు చేయగలదు కాబట్టి మంచి నీటిని కూడా పొదుపుగా వాడుకుందాం నీటి వృథాను అరికడదాం అని మహిళా సంఘాల మహిళలకు పిలుపునిచ్చారు. మమతల కోవెల మల్టీపర్పస్ ఎకో ఫ్రెండ్లీ హెల్పింగ్ హ్యాండ్స్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యురాలు రోహిణి ప్రియాంక, ఎస్ యాదమ్మ, నిర్మల, విజయ లక్ష్మి, పావణి, పద్మ, శాంతమ్మ, మీన, ప్రమీల, అధికారి నగర్ ప్రెసిడెంట్ మహేశ్, రామచంద్ర వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

ప్రశంసాపత్రాలు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

హయత్‌నగర్,మార్చి 23 : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఏషియన్ అథ్లెటిక్స్ కోచ్ డాక్టర్ వెంకట సు బ్బారావు సూచించారు. శ్రీచైతన్యస్కూల్ ఫౌండర్ బీఎస్‌రావు మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ జోనల్ క్రీడాపోటీలు ఆదివారం హయత్‌నగర్‌లోని శ్రీచైతన్య స్కూల్ ఖల్సా బ్రాంచ్‌లో జరిగాయి. ఆలిండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ పర్సన్ రాజశేఖర్,శ్రీచైతన్య స్కూల్ ఏజీఎం సతీశ్, జోనల్ పీఈటీలు అయోధ్య, అమిన్‌బాబు హాజరయ్యారు. వెంకట సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు స్పోర్ట్స్ మీట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. త్రో బాల్,వాలీబాల్, బ్యాడ్మింటన్‌లో సాయినగర్ బ్రాంచ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. 100 మీటర్ల పరుగుపందెంలో లక్ష్మీప్రస న్న రెండో బహుమతి గెలుపొందింది. విద్యార్థులకు బహుమతులు , ప్రశంసాపత్రాలు అందజేశారు. శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ అంజనీదేవి, ఆర్ఐబు వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ రఘువంశీ, డీన్ రఘుపతి,ఏవో ప్రమోద్,విద్యార్థులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలి

ఎల్బీనగర్, మార్చి 23: రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ యువ కిశోరాలు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ అని వారి స్ఫూర్తి, పోరాట చైతన్యాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని డీవైఎఫ్ఐ నాయకులు మల్లెపాక వీరయ్య అన్నారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ల వర్ధంతి సందర్భంగా కామ్రేడ్ బోర్డపూడి వెంకటేశ్వర స్మార్ట్ కేంద్రంలో సరూర్‌నగర్ సర్కిల్ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లెపాక వీరయ్య మాట్లాడుతూ.. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువత తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి సభలో మాజీ డీవైఎఫ్ఐ నాయకులు సీహెచ్ వెంకన్న మల్లె పాక వీరయ్య కట్ట శ్రీనివాస్ మనోహర్ కడారి రాములు తదితరులు పాల్గొన్నారు

భగత్ సింగ్‌వర్ధంతి సందర్భంగా సరూర్ నగర్ సర్కిల్ సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో నూతనగా డీవైఎఫ్ఐ సరూర్ నగర్ సర్కిల్ కమిటీని ఎన్నుకున్నారు. సర్కిల్ డీవైఎఫ్ఐ కార్యదర్శిగా మేకల కృష్ణ, అధ్యక్షుడిగా పులిపప్పల శ్రీనివాసులును ఎన్నుకున్నారు.

కోట్లాదిమంది గుండెల్లో ..

బడంగ్‌పేట్: స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించవలసిన అవసరం ఉందని సీపీఐ నాయకులు దత్తు అన్నారు. ఆదివారం మృత వీరుల దినోత్సవం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం లోని భగత్ సింగ్ బుక్‌ను ప్రతి ఒక్కరూ చదవాలని కోరారు. సరిగ్గా 94 ఏళ్ల క్రితం షహీద్ భగత్ సింగ్ ,రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను బ్రిటీష్‌ప్రభుత్వం ఉరి తీసిందన్నారు. యోధులు రగిల్చిన జాతీయోద్యమ స్ఫూర్తి నిప్పు కణంలా నేటికి కోట్లాదిమంది గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి మనోహర్, వత్తుల రఘుపతి, రఘుపతి, చంద్రన్న, రాజు నరసింహ,రమేశ్ తదితరులు పాల్గొన్నారు

ఎల్బీనగర్: భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

బడంగ్‌పేట్ లోని బాలాపూర్ మండలం తహసీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న కామ్రేడ్ నరసింహా రెడ్డి స్థూపం వద్ద సర్దార్ షహీద్ భగత్ సింగ్ 94వ వర్ధంతి ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివప్రచండ,ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు మారబోయిన నరేందర్, జంగయ్య, నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఐఎస్ సదన్ చౌరస్తాలో..

సైదాబాద్: భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు దేశ స్వాతంత్ర్యం కోసం అతిపిన్న వయసులోనే తెల్ల దొరలు విధించిన ఉరిశిక్షను చిరునవ్వుతో స్వీకరించారని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మహమ్మద్ అబ్బాస్ అన్నారు. ఆదివారం సీపీఎం హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో ఐ ఎస్ సదన్ చౌరస్తా లో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారం లోకి వచ్చిన తర్వాత తూర్పు భారతదేశంలో బీజేఈపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల అసెంబ్లీలలో , పార్లమెంట్లో అంబేద్కర్, భగత్ సింగ్, గాంధీ వంటి మహనీయుల చిత్రపటాలను తొలగించిందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో నడుస్తూ మతాన్ని, కులాన్ని, ప్రజల జీవన సంస్కృతిని, రాజకీయాల్లోకి లాగడం క్షమించరాని నేరమని అన్నారు. ప్రభుత్వం నిజంగా దేశాన్ని అభివృద్ధి చేయాలంటే, వారు చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. దేశాభివృద్ధి కోసం పేద బడుగు – బలహీన వర్గాల ప్రజలకు కూడు, గూడు, గుడ్డ వంటి కనీస సౌకర్యాలను కల్పించాలని, అర్హులైన యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని, విద్య, వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. దేశానికి త్యాగ పురుషులైన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులు తరతరాలుగా భారత సమాజానికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు విఠల్, శ్రావణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు శోభన్ నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు హైదరాబాద్ సౌత్ కమిటీ కార్యదర్శి బాలు, కిషన్, జంగయ్య కార్మికులు, ఉద్యోగులు, యువకులు పాల్గొన్నారు.

సైదాబాద్: భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

బడంగ్‌పేట్: భగత్ సింగ్‌కు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు శంకుస్థాపన

హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన నాయకులు

కందుకూరు ,మార్చి 23 : కందుకూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఐమాస్ట్ లైట్లను ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ ఉపసర్పంచ్ గుండ్ర సుధాకర్ రెడ్డి, మాజీ వార్డ్ నంబర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సొడపు వెంకటేశ్‌గౌడ్ తెలిపారు. లైట్ల ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 8 లక్షలు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. ఆదివారం ఐమాస్ట్ లైట్ల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని మంత్రి శ్రీధర్ బాబు ,మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి దృష్టికి సమస్యను తీసుకువెళ్తే నిధుల మంజూరుకు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ , గ్రామ శాఖ అధ్యక్షుడు గాదె కుమార్ , అనిల్ ,కందాడి శ్రీశైలం ,ఎడ్ల నరసింహ, ఎగిడి జగదీశ్, ఎడ్ల కృష్ణ ,శ్రీను, పాల్గొన్నారు

కరాటేతో ఆత్మరక్షణ

కరాటే ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

మలక్ పేట, మార్చి 23: కరాటే ఆత్మ రక్షణకు దేహ దారుఢ్యానికి దోహదపడుతుందని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి అన్నారు. కృష్ణ తులసినగర్ సొసైటీ ఆధ్వర్యంలో కృష్ణ తులసి నగర్ కమ్యూనిటీ హాల్ గ్రౌండ్ లో బాల, బాలికలకు ఏర్పాటుచేసిన ఉచిత కరాటే, సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు ఇంటి వద్ద ఖాళీగా ఉంటారని, ఆ సమయాల్లో కరాటే శిక్షణను ఉచితంగా నేర్పుకోవచ్చునని, ఈ అవకాశాన్ని బాల, బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. కామాక్షి పురం నుంచి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శన తనను ఎంతగానో ఆకట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ నవీన్ నాయక్, మాస్టర్ రాజు గౌడ్, కృష్ణ తులసి నగర్ సొసైటీ సభ్యులు విశ్వనాథం, ప్రవీణ్, నాగేశ్, ఉమేశ్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక

సైదాబాద్, మార్చి 23 : రంజాన్ మాస ఉపవాస దీక్ష సందర్భంగా నిర్వహించే ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని మలక్ పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. ఆదివారం రాత్రి అజంపుర డివిజన్ పరిధిలోని సోహెల్ కిరాణా స్టోర్ వద్ద నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో సోదర భావంతో మెలిగేందుకు పర్వ పర్వదినాలు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో వదిలేసి పార్టీ మజ్లిస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మలక్ పేట ఎమ్మెల్యే బలాల

కురుమల సభ్యత్వాన్ని చేపడుతాం

మాట్లాడుతున్న కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం

అబిడ్స్, మార్చి 23: రాష్ట్ర వ్యాప్తంగా కురుమల సభ్యత్వ నమోదును చేపట్టి సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం అన్నారు. ఆదివారం ముస్లిం జంగ్ పూల్ వంతెన వద్ద ఉన్న రాష్ట్ర కురుమ సంఘం భవనం కార్యాలయంలో జంట నగరాల కురుమ సంఘం నేతృత్వంలో కురుమల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.

డాక్యుమెంటు పోయింది

నేను, శ్రీమతి వి.ఎస్ అన్నపూర్ణ నా క్లయింట్ శ్రీ. యర్రంశెట్టి కిరణ్ కుమార్ తండ్రి శ్రీ వై.యస్. లక్ష్మణ్ రావు సైదాబాద్‌లో నివాసం